లక్ష్యం చేరేందుకు ఇష్టంగా చదవాలి

• వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

మన తెలంగాణ/కొడంగల్/దౌల్తాబాద్: నిర్దేశించుకున్న లక్ష్యాలనే చేరుకునేందుకు విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా విద్యను అభ్యసించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం రోజు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కొడంగల్‌లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలలో నిర్వహించిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బాలల మనుగడ, వారి రక్షణ, అభివృద్ధి బాగస్వామ్యాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదిగే విదంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రతి బాషపై విద్యార్థులు పట్టు సాదించాలన్నారు. చదువుకున్న పాఠశాలకు, చదివించిన తల్లిదండ్రులకు, గురువులకు సమాజంలో మంచి పేరు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో తమ ఎదుగుదలకు కలలు కనాలని ఆ కలలను సాకారం చేసుకునే దిశగా లక్ష సాధనకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఆత్మరక్షణకు కరాటే విద్యను నేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలకు కలెక్టర్ వీక్షించారు. విద్యార్థుల ప్రతిభను ఎంతగానో మెచ్చుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలన్న కలెక్టర్ బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. ఎక్కడైనా బాల్య

దౌల్తాబాద్‌లో..

వివాహం జరిపిస్తున్నట్లు తెలిస్తే వెంటను 1098 నంబరుకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తయారు చేసిన కళా ఖండాలను, క్రాఫ్ట్ పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ భహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిడబ్లూ కృష్ణవేణి, డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి, ఏఎంఓ రామ్‌మస్తా, వైఓసీ జిల్లా మేనేజర్ విజయ్‌కుమార్, తహాసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ ఉషారాణి, సీడీపీఓ కాంతారావ్, కళాశాల ప్రిన్సిపాల్ స్రవంతి, ఎంఈఓ రాంరెడ్డి, జీసీడీఓ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవాన్ని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించుకున్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొని విజయం సాదించిన విద్యార్థులకు భహుమతులను అందజేశారు. పాఠశాలలో ఏఐ ఆదారిత విద్యా భోదన కొరకు ప్రభుత్వం అందజేసిన 10 కంప్యూటర్‌లను రిటైర్డ్ మండల విద్యాధికారి బాబుసింగ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రబాకర్‌తో ప్రారంబింపజేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

చేప పిల్లలు ముదిరాజ్, బెస్త కులాలకు జీవనోపాధినిస్తాయి

లక్నాపూర్ ప్రాజెక్ట్‌లో చేప పిల్లలను వదిలిన ఎంఎల్ఎ రామ్మోహన్‌రెడ్డి

మనతెలంగాణ/పరిగి: వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్ట్‌లో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బెస్త సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు మొదటి విడతలో భాగంగా చేప పిల్లలను మత్స్య శాఖ అధికారితో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా మత్స్యకారులైన ముదిరాజ్, బెస్త కులాలకు చేపలు ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ఉన్న మత్స్యకారులకు ఆర్థికంగా ఎంతో వ్యసులుబాటు కలుగుతుందన్నారు. ఇందులో భాగంగా లక్నాపూర్ ప్రాజెక్ట్‌తో పాటు పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కులకచర్ల, చౌడాపూర్ మండలాలలోని 266 చెరువులలో 38 లక్షల చేప పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మంజూరు చేసిందన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థిక బలోపేతానికి చేప పిల్లల పంపిణీ గ్రామ స్థాయికి తీసుకవెళ్తుందన్నారు. ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలను అందించారని వీటి ద్వారా ఆర్థికంగా ఎదగి లబ్దిపొందాలన్నారు. చేప పిల్లలు ముదిరాజ్, బెస్త కులాలకు జీవనోపాధినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్థసారతి పంతులు, ఏఎంసీ చైర్మన్ పరుశు

రాంరెడ్డి, ఆత్మ కమిటి శ్రీనివాస్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు, డిసిసి ప్రధాన కార్యదర్శి కావలి హన్మంత్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎం.లాల్ కృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డపల్లి కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ అయూబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నార్మాక్స్ మాజీ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, తౌర్యానాయక్, గనేమోని శ్రీనివాస్, మల్లేష్‌యాదవు, పార్వత్‌రెడ్డి, వెంకటేష్, మత్స్యశాఖ అధికారి సంజీవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడి, ఎర్రగడ్డపల్లి జగన్, నాగవర్ధన్, మహేష్, సాయి, రవికాంత్‌రెడ్డి, సర్వర్ ,శివ కుమార్, గణేష్, బెస్త నర్సిములు, కుడుముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నార్కోటిక్స్ బ్యూరో అవగాహన శిబిరం

• శంకర్‌పల్లి, దొంతాన్‌పల్లి ఐబిఎస్‌లో
• యాంటీ-డ్రగ్ అవగాహన కార్యక్రమం విజయవంతం
• డ్రగ్ ప్రమాదాలపై చైతన్యం,
• నిపుణుల సూచనలతో ప్రత్యేక కార్యక్రమం..
• సోషల్ మీడియా ద్వారా పెరుగుతున్న డ్రగ్ ముప్పుపై హెచ్చరిక..

మన తెలంగాణ/ శంకర్ పల్లి: శంకర్ పల్లి మండలం దొంతాన్ పల్లి ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు చెందిన ఆంటినార్కోటిక్ సెల్ 'నిరామయ తరంగ' మరియు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ద్వారా విస్తరిస్తున్న మాదకద్రవ్య ముప్పు, బాధ్యతాయుత నిర్ణయాల మీద అవగాహన పెంపునకు ఈ కార్యక్రమం దోహదపడింది. కార్యక్రమానికి ఇన్చార్జ్ వైస్ ఛాన్సలర్ టి. కోటిరెడ్డి, టిజీఎనేబీ స్పెషల్ ఎస్పీ పి. సీతారాం, మాజీ డిజిపి టి. పి. దాస్, రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి , టిజీఎనేబీ సీనియర్ అధికారి స్టినికస్ రావు తదితరులు హాజరయ్యారు. వందేమాతరం తో కార్యక్రమం ప్రారంభమైంది. స్వాగత ప్రసంగంలో నోడల్ ఆఫీసర్ వి. మధుసూదనరావు 'నిరామయ తరంగ' లక్ష్యాలను వివరించారు. విద్యాసంస్థలు డ్రగ్ నివారణలో ముందుండాలని వైస్ ఛాన్సలర్ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. యువతలో అవగాహన, క్రమశిక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రధాన అతిథి ఎస్పీ సీతారాం మాదకద్రవ్య నెట్వర్కుల పని తీరు, యువతపై వాటి ప్రభావాలను వివరించారు. చిన్న అలవాట్లు పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. మాజీ డిజిపి టి. పి. దాస్ నిజ జీవిత సంఘటనలను పంచుకున్నారు. భవిష్యత్తు కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈగిల్ ఫోర్స్ నిర్వహించిన ఇంటరాక్టివ్ యాక్టివిటీల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యం, జట్టు భావంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. క్లబ్ ఐనా సభ్యులు వినీతా, కీర్తి రెడ్డి, విద్యార్థి ప్రతినిధులు హర్షిత్, శ్రేయ గుప్తా కార్యక్రమ నిర్వహణలో భాగమయ్యారు. రిజిస్ట్రార్ డా. విజయలక్ష్మి మధుసూదన్ అందరికీ ధన్యవాదాలు తెలియజేయగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పే శాసనం

జూబ్లీహిల్స్ ప్రజల చక్కని తీర్పు షాద్ నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్

• ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో సంబరాలు

మన తెలంగాణ/ షాద్ నగర్: ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శాసనమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం పట్ల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడజరిగిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదనే విషయానికి కాంగ్రెస్ విజయంతో స్పష్టమైందన్నారు.నవీన్ యా దవ్‌పై లేనిపోని ఆరోపణలతో ప్రజలను మభ్యపెట్టే ప్ర యత్నం చేసినప్పటికీ చివరికి ప్రజల మనిషి అయిన న వీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలలో మీ నాయకుడు, మీరు రౌడీలగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఏదైవా చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున జూబ్లీహిల్స్ సంబరాలు జరిపారు. బ్యాండ్ బాజాలతో స్వీట్ల పంపిణీ తో కార్యాలయాన్ని హోరెత్తించారు. ఎమ్మెల్యే శంకర్ ను కాసేపు పైకి ఎత్తుకొని కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ జడ్పిటిసి వెంకటరామిరెడ్డి, రఘు నాయక్ చెన్నయ్య విశ్వం బాలరాజ్ గౌడ్ అగ్గనూర్ బస్వం శ్రీకాంత్ రెడ్డి ఇబ్రహీం శ్రీను నాయక్ పురుషోత్తం రెడ్డి, హరినాథ్ రెడ్డి, జగదీశ్వరప్ప, చిలకమర్రి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కృష్ణ, కావలి శ్రీశైలం, జంగారి రవి, మహమ్మద్ ఇబ్రహీం, బాబా, వీర్లపల్లి అన్వర్, జంగా నరసింహా యాదవ్, సుదర్శన్ గౌడ్, జివిఎస్ శీను నాయక్, గంగమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పం

• పిఏసిఎస్‌లను ఈ ఏడాది నుంచి అంతర్జాతీయ సహకార సంఘాలుగా భారత ప్రభుత్వం మార్చింది
• వారోత్సవాలలో భాగంగా పరిగి సొసైటీలో జెండా ఆవిష్కరణ. • డిసిఓ నాగార్జున

మన తెలంగాణ/పరిగి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వ సంకల్పమని డిసిఓ నాగార్జున అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మొదటి రోజు పరిగి సోసైటీ కార్యాలయంలో ఎండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి సోసైటీలను అంతర్జాతీయ సహకార సంఘంగా రూపకల్పన చేశారన్నారు. సోసైటీలు అన్ని రంగాలలో సహకార పాత్రను ప్రవేశ పట్టాలని ఉందన్నారు. అందుకు ప్యాక్స్ ద్వారా పెట్రోల్ పంప్‌లు, కోళ్ల పరిశ్రమలు, కుటిర పరిశ్రమలు వంటి రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు. పిఏసిఎస్‌లో రైతులను సభ్యులుగా చేర్చుకుని లోన్ తీసుకుని వ్యాపారం చేసుకోవచ్చన్నారు. ఆర్థికంగా అంచలు అంచలుగా అభివృద్ధి చెందేలా రైతులను ప్రొత్సహిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు టమాట, క్యారేట్, బీట్‌రూట్, వంటి ఇతర కూరగాయలు పండించుకోవచ్చన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ లభ్యమౌతున్నప్పుడు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసుకోవడం, వీటిని పొడిగా మార్చి విదేశాలకు, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి క్రయ విక్రయాలు చేసుకుని మరింత మంచి వ్యాపారం చేసుకోవచ్చాని సూచించారు. బ్యాంకుల ద్వారా, సోసైటీల ద్వారా దీర్ఘకాలిక, స్వల్ప రుణాలను రైతులు పొంది, తీసుకున్న రుణాలను సకాలంలో చెలించే విధంగా సహకారం అందిస్తున్నాయని గుర్తు చేశారు. పిఏసిఎస్‌లపై రైతులకు మంచి అభిప్రాయం ఉందన్నారు. అందుకు మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ ఛైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ శివనోళ్ల భాస్కర్, పిఏసిఎస్ సిఈఓ అమరేందర్‌రెడ్డి, సహకార సంఘం బ్యాంకు మేనేజర్, మిల్క్ సెంటర్ మేనేజర్ రాంరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డెట్స్ రికవరీ అప్పీలేట్ ట్రిబ్యునల్, కోలకతా

బైరీ నం. 979 ఆఫ్ 2025
రివ్యూ నెం. ఆఫ్ 2025

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ...అప్పీలుదారు
వర్సెస్
ఇంజమూరి అరుణ్ విలాసిని & ఎఎస్ఆర్. ...ప్రతివాదులు

1. ఇంజమూరి అరుణ్ విలాసిని,
భర్త. ఐ అరుణ్ కుమార్, నివాసం: ఫ్లాట్ నెం. 101, 1వ అంతస్తు, బాలాజీ హోమ్స్ అపార్ట్‌మెంట్స్, 11-9-37/2/ఎ, ఫ్లాట్ నెం. సి-4, సౌత్ పార్క్, సరూర్ నగర్, హైదరాబాద్ 500035. (ప్రతివాది నం.1)

సమన్లు

1) ఇందుమూలముగా దరఖాస్తుదారుడు గౌరవనీయులైన డిఆర్ఎటి, కోలకత సైర్‌పర్సన్ గా జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మరియు ఇతర ఉపశమనములపై డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్ 1994లోని రూల్ 6ఎ క్రింద అప్పీల్ దాఖలు చేశారు. కావున ఈ ట్రిబ్యునల్ సమక్షములో హాజరై మీ వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను **తేది.25.11.2025న ఉ.10.30గం.లకు** లేదా ట్రిబ్యునల్ సౌకర్యార్థం వెంటనే ఆ తరువాత హాజరై దాఖలు చేయవల్సిందిగా మీకు ఈ సమన్లు జారీ చేయడమైనది.
2) మీరు ఏవేని డాక్యుమెంట్లను దాఖలు చేయదానికి ఉద్దేశించినట్లయితే వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో పాటు జాబితాతో వాటిని దాఖలు చేయవలెను.
3) ట్రిబ్యునల్ సమక్షమునకు వ్యక్తిగతముగా లేదా ప్లీడర్ / న్యాయవాది ద్వారా హాజరై, మీ హాజరుకు సంబంధించి ఒక మెమో మరియు మీ రిజిస్టర్ చిరునామాను దాఖలు తెలియజేయవలెను.
4) పైన తెలిపిన తేదీలో మీరు హాజరుటలో మీరు విఫలమైనచో, మీ గైర్హాజరు సమయములో ప్రొసీడింగ్‌పై వాదనలు విని నిర్ణయించెదరని గమనించగలరు.

తేది: 06 నవంబర్, 2025న ఈ ట్రిబ్యునల్ సీలువేసి నా ద్వారా జారీచేయడమైనది.

అధికారి యొక్క సంతకం
సమన్లు జారీ చేయుటకు అధీకృత అధికారి

CYIENT

Cyient Limited
4వ అంతస్తు, 'ఎ' వింగ్, ఫ్లాట్ నెం. 11, సాఫ్ట్‌వేర్ యూనిట్ల లేఅవుట్, ఇన్ఫోసిటీ, మాదాపూర్, హైదరాబాద్ - 500 081.
ఫోన్ : 040-67641322, ఇమెయిల్ : company.secretary@cyient.com, వెబ్‌సైట్ : www.cyient.com
CIN: L72200TG1991PLC013134

పోస్టల్ బ్యాలెట్ నోటీసు

Cyient Limited (కంపెనీ) యొక్క సభ్యులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది LODR యొక్క MCA సెక్షన్ల నిబంధనలను అనుసరిస్తూ, 05 నవంబర్, 2025 తేదీ నాటి పోస్టల్ బ్యాలెట్‌లో పేర్కొన్న తీర్మానములు ప్రత్యేక తీర్మానములుగా సందర్భానుసారంగా ఎలక్ట్రానిక్ సాధనాలు ('రిమోట్ ఇ-ఓటింగ్') ప్రక్రియ ద్వారా, ఓటింగ్ ద్వారా, పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా, సభ్యుల ఆమోదానికి ప్రతిపాదించబడుచున్నవి.

MCA సర్క్యులర్స్ అనుసరించి కంపెనీవారు 07 నవంబర్, 2025 శుక్రవారం ("కటాఫ్ తేది") నాటికి కంపెనీ/ డిపాజిటరీ పార్టిసిపెంట్(ల) వద్ద నమోదైన ఇ-మెయిల్ చిరునామాలతో గల సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా 14 నవంబర్, 2025 శుక్రవారం నాడు వివరణాత్మక స్టేట్‌మెంట్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను పంపడం పూర్తి అయినది.

సదరు నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్: **www.cyient.com**, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ **https://www.nseindia.com/** మరియు **BSE Limited at https://www.bseindia.com** మరియు KFin Technologies Limited యొక్క వెబ్‌సైట్: **https://evoting.kFin Technologies Limited.com/** వద్ద కూడా ఉంచబడినది.

MCA సర్క్యులర్ల నిబంధనలు అనుసరించి పోస్టల్ బ్యాలెట్ నోటీసు మరియు ఫారముల అవసరమైన భౌతిక కాపీలను పంపుతున్నారు. తదనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ నోటీస్ యొక్క భౌతిక కాపీలు, పోస్టల్ బ్యాలెట్ ఫారము మరియు ప్రీ పెయిడ్ బిజినెస్ కవర్‌పై ఎన్వలప్‌లను ఏ సభ్యులకు పంపలేదు.

MCA సర్క్యులర్ల నిబంధనలు అనుసరించి సభ్యులు ఇ-ఓటింగ్ విధానము ద్వారా మాత్రమే ఓటు చేయవలెను. కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క ఈక్విటి షేర్ కలిగియున్న వారి ఆధారముగా సభ్యుల ఓటింగ్ హక్కులను లెక్కించబడును. కటాఫ్ తేది నాటికి కంపెనీ యొక్క సభ్యుడు కానీ ఎవరైనా వ్యక్తి ఈ పోస్టల్ బ్యాలెట్ నోటీసును కేవలం సమాచార ప్రయోజనం కొరకు మాత్రమే పరిగణించవలెను.

ఇందుకు సంబంధించి కంపెనీవారు రిమోట్ ఇ-ఓటింగ్ ఫ్లాట్ ఫారం సదుపాయము ఏర్పాటు కొరకు సర్వీస్ ప్రొవైడర్‌గా KFin Technologies Limited వారి సేవలను నియమించినారు. అట్టి ఇ-ఓటింగ్ 15 నవంబర్, 2025 శుక్రవారం ఉ॥ 9.00గం॥లకు IST కు ప్రారంభమై 14 డిసెంబర్, 2025 ఆదివారం సా॥ 5.00గం॥లు IST లకు ముగియును. అటు తరువాత KFin Technologies Limited ద్వారా ఇ-ఓటింగ్ సదుపాయమును నిలిపివేయబడును. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు 15 డిసెంబర్, 2025 సోమవారం లేదా అలోగా ప్రకటించబడును మరియు కంపెనీ వెబ్‌సైట్ **www.cyient.com** మరియు KFin Technologies Limited యొక్క వెబ్‌సైట్: **https://evoting.kfintech.com** లో కూడా ప్రదర్శించబడును మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలు మరియు ఆర్‌టిఏలకు సమాచారం అందించెదరు.

ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా విచారణ మరియు/లేదా సమస్యలు ఉన్నట్లయితే సభ్యులు హెల్ప్ & తరుచుగా అడుగు ప్రశ్నలు (FAQs) మరియు https://evotingkfintech.com లోని డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు రిమోట్ ఇ-ఓటింగ్ యూజర్ మ్యానువల్‌ను రిఫర్ చేయవచ్చును లేదా శ్రీ భాస్కర్ రాయ్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (యూనిట్: Cyient Limited) కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం టవర్ బి, ఫ్లాట్ నెం.లు 31-32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్ - 500032, తెలంగాణ వారిని సంప్రదించవచ్చును లేదా evoting@kfintech.com కు ఇ-మెయిల్ చేయండి లేదా ఏవైనా తదుపరి స్పష్టత(లు)ల కొరకు KFin Technologies Limited టోల్ ఫ్రీ నెం. 1800-309-4001 కు కాల్ చేయవచ్చును లేదా శ్రీ రవి కుమార్ నూకల, డిప్యూటీ కంపెనీ సెక్రెటరీ, **company.secretary@cyient.com** కు వ్రాయవచ్చును.

డిపాజిటరీ వద్ద ఎలక్ట్రానిక్ విధానంలో వాటాలు కలిగియున్న వారికి సంబంధించి వారి ఇ-మెయిల్ చిరునామాలతో రిజిస్ట్రర్/ అప్‌డేటెడ్ కానీ సభ్యులు వెంటనే వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ల ద్వారా నమోదు కావలసిందిగా కోరడమైనది.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 14 నవంబర్, 2025

Cyient Limited తరపున
సం/- రవి కుమార్ నూకల
డిప్యూటీ కంపెనీ సెక్రెటరీ

USG TECH SOLUTIONS LIMITED
CIN:L72200TG1999PLC032129
రిజిస్టర్డ్ ఆఫీస్: 501, 5వ అంతస్తు, ఫ్రై హోమ్ టైకూన్, బ్లైండ్ స్ట్రీట్ బిల్డింగ్, బేగంపేట్, హైదరాబాద్-500016
కార్పొరేట్ ఆఫీస్: ఆఫీస్ నెం. 507-509, దేవికా టవర్స్, చందర్ నగర్, ఘజియాబాద్, ఉత్తర్ ప్రదేశ్, 201011
వెబ్‌సైట్: www.usgtechsolutions.com, ఇమెయిల్ ఐడి: Secretarial@usgtechsolutions.com ఫోన్: + 91 11 4131 5203

30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సమీక్ష

(రూ.లక్షలలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర			ఏకీకృత			స్వతంత్ర	ఏకీకృత
		త్రైమాసిక ముగింపు			త్రైమాసిక ముగింపు			సం॥ ముగింపు	సం॥ ముగింపు
		30.09.2025	30.06.2025	30.09.2024	30.09.2025	30.06.2025	30.09.2024	31.03.2025	31.03.2025
		(అడిట్‌కాని)	(అడిట్‌కాని)	(అడిట్‌కాని)	(అడిట్‌కాని)	(అడిట్‌కాని)	(అడిట్‌కాని)	(అడిట్ అయిన)	(అడిట్ అయిన)
1	ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
2	నికర లాభం/(నష్టం) మినహాయించిన, అసాధారణ ఐటమ్‌లు మరియు పన్నుకు పూర్వము	-3.14	-9.45	-14.78	-7.90	-14.04	-14.92	-46.75	-64.42
3	నికర లాభం/(నష్టం) పన్నులు, మైనార్టీ ఇంటరెస్ట్, పన్నుకు పూర్వము	-3.14	-9.45	-14.78	-7.90	-14.04	-14.92	-46.75	-64.42
3	నికర లాభం/(నష్టం) పన్నులు, మైనార్టీ ఇంటరెస్ట్ తరువాత	-3.14	-9.45	-14.78	-7.90	-14.04	-14.92	-46.75	-64.42
4	ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము	0.07	0.14	0.07	0.07	0.14	0.07	0.80	0.80
5	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42	3941.42
7	ఒక ఈక్విటీ వాటాకు ఆదాయం (నిలిపివేసిన ఆపరేషన్ కొరకు)								
	(1) బేసిక్:	-0.01	-0.02	-0.04	-0.02	-0.04	-0.02	-0.12	-0.16
	(2) డైల్యూటెడ్:	-0.01	-0.02	-0.04	-0.02	-0.04	-0.02	-0.12	-0.16

గమనికలు:
1. కంపెనీ వారు ప్రాథమికంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, ద్వారా జారీచేసిన అకౌంటింగ్ స్టాండర్డ్ (AS) 17 ప్రకారం, సింగిల్ సెగ్మెంట్‌గా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్/ఐటి వ్యాపారములో నిమగ్నమైనారు.
2. పైన తెలిపిన ఫలితములను బోర్డు యొక్క ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు 14 నవంబర్, 2025న జరిగిన సంబంధిత సమావేశములో బోర్డు డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్‌చే సెప్టెంబర్ 30, 2025 నాటి త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఫలితములపై పరిమిత సమీక్ష నివేదిక చేపట్టారు.
3. RIS PTY LTD (పూర్తిగా విదేశి యాజమాన్యంలో నమోదైన) నిష్క్రర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ & Zeal Appartment LLP. వారితో కలిసి, **USG టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ కొరకు** యొక్క 30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసికపు మరియు అర్ధ సంవత్సర ఏకీకృత ఆర్థిక ఫలితాలను ప్రకటించారు.

తేది: 14.11.2025
ప్రదేశము: న్యూఢిల్లీ.

USG టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ కొరకు
సం/-
నరేష్ గు